క్లుప్తంగా

కాలినడకన శబరికి



పాదయాత్రగా బయలుదేరుతున్న అయ్యప్పస్వామి మాలధారులు

ఆదోనిఅర్బన్: పట్టణంలోని మణికంఠ అయ్యప్ప దేవాలయం నుంచి కేరళలో వెలిసిన శబరిలోని అయ్యప్పస్వామి దర్శనానికి గురుస్వామి దేవేంద్ర ఆధ్వర్యంలో బుధవారం మాలధారులు కాలినడకన బయలుదేరారు. 30 రోజుల్లో అక్కడికి చేరుకొని స్వామి వారిని దర్శించుకుంటామని గురుస్వామి తెలిపారు. వెంకటేశులు గురుస్వామి అంపయ్య, గురుస్వామి జగ్గు, ఉరుకుంద, ప్రభాకర్ తదితరులు బయలుదేరి వెళ్లారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ఆదోని సెంట్రల్/ఆదోనిఅర్బన్: అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల ఉత్తమ ఉపన్యాసం పేరుతో అరసం అధ్యక్షుడు ప్రహ్లాద ఆధ్వర్యంలో బుధవారం పోటీలు నిర్వహించారు. ప్రథ మ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎలీషారాణి, మల్లికా, కౌసర్, సైనాజ్, గణేష్ నిలిచారు. ప్రో త్సాహక బహుమతుల్లో నందిని, మహేశ్వరి, వంశిత గెలుపొందారు. వారికి హెచ్‌ఎం సలీంసిద్దిఖీ కథల పుస్తకాలను అందజేశారు. ఉపాధ్యాయులు జాన్‌విక్టర్, కళ్యాణ్‌రావు, సుధాకర్, ప్రసాద్, లోక్యనాయక్, వీరేష్ పాల్గొన్నారు.

వారసత్వ సంపదను కాపాడాలి

ఆదోనిఅర్బన్: దేశ పురాతత్వ సంపదను సంరక్షించాలని, పురాతన కట్టడాలను భావితరాల వారికి అందించేలా చర్యలు చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, మాజీ జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణ శివారు ప్రాంతంలో కొండపైనున్న రంగనాథస్వామి మండపం, 36 స్తంభాల మండపం, శివాలయం మండపాలను ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు మహదేవ్ ఆధ్వర్యంలో సందర్శించి అక్కడ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం నాటి మండపాలను కొందరు దుండగులు ధ్వంసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఫిబ్రవరి నెలలో ఆదోని పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి దేవసింహచౌహాన్‌కి వినతి పత్రం ఇవ్వడంతో ఆయన స్పందించి సంబంధిత శాఖ అధికారులతో పురాతన కట్టడాలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టారు. నాయకులు కుమార్, ఉరుకుందుగౌడ్, తోవి, నాగార్జున, ముఖేష్, మోహన్, గోపాల్, రాహుల్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆదోనిరూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను ఎంపీడీఓ గీతావాణి ఆదేశించారు. బుధవారం వైస్ ఎంపీపీ బింగి పూజారి పుష్పలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. విద్యుత్, రెవెన్యూ, వ్యవసాయశాఖ, ఆరోగ్య శాఖ, గృహనిర్మాణ, తాగునీటి, ఎన్ఆర్ఈజీఎస్, వైకేపీ, పశుసంవర్ధక శాఖ, జగనన్న స్వచ్ఛ సంకల్పం, స్త్రీ శిశు సంక్షేమశాఖ అంశాలపై సమీక్ష జరిగింది. సభ్యులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఎంఈఓ శివరాములు, డిప్యూటీ తహసీల్దార్ పెద్దయ్య, హౌసింగ్ డీఈ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లయ్య, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ చంద్రశేఖర్, వైకేపీ కో–ఆర్డినేటర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉచిత విద్యుత్ ఇవ్వండి

ఆదోని సెంట్రల్: ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ పథకం పక్కగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ అదివాసీ చైర్మెన్ మారుతి రావు కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత కాలనీల్లో నివసించే వారికి మాత్రమే ఉచిత విద్యుత్ వర్తింపజేయడం సరికాదన్నారు. అయా కాలనీలలో నివసించే దళితులు చాలా మంది ఇబ్బందులకు గురవుతారన్నారు. జగనన్న కాలనీల్లో నివసించే వారికి సైతం ఉచిత విద్యుత్ అందజేయాలన్నారు. నాయకులు దిలీప్‌దోక, దేవిశెట్టి వీరేష్, సుంకన్న, సాయినాథ్ పాల్గొన్నారు.

సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

కోసిగి: వలస వెళ్లే కుటుంబాల పిల్లల కోసం సీజనల్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షుడు వీరేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో పలు స్కూళ్లను సందర్శించి విద్యార్థుల హాజరు శాతం తగ్గిపోవడంపై అయా పాఠశాలల హెచ్‌ఎంలకు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ మండలం నుంచి అధిక శాతం వలసలు వెళ్లుతున్నారని, వారితో పాటు పాఠశాలలో చదువుకునే పిల్లలను కూడా తమ వెంట తీసుకెళ్తుండటంతో హాజరు తగ్గిపోతోందన్నారు. సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేసి పిల్లల విద్యను కొనసాగించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత జగనన్నదే



కోసిగిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి.



శాంతిఎస్టేట్‌లో సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



12వ వార్డు సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



కుంబళనూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

కోసిగి: ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం స్థానిక సచివాలయం–4 కార్యాలయం పరిధిలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెట్టన గౌడ అధ్యక్షతన, జేసీఎస్ మండల కన్వీనర్ పి.మురళీ మోహన్ రెడ్డితో కలిసి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు సీఎం కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం చేపట్టారు. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆర్టీసీ బస్టాండ్ నుంచి సచివాలయం కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అక్కడ ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిస్కరించారు. మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్‌లతో కలిసి సమావేశమైయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల అధ్యక్షుడితో కలిసి గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి టీడీపీ పాలనతో నేటి పాలన, పథకాల అమలు, అభివృద్ధిలో తేడాలను వివరించాలని సూచించారు. అలాగే నాలుగున్నరేళ్లలో వారు పొందిన లబ్ధిని వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

ఆదోనిరూరల్ : జగనన్నతోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి సాధ్యపడిందని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజల సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ గీతావాణి ఆధ్వర్యంలో మేజర్ గ్రామ పంచాయతీ మండిగిరిలోని శాంతిఎస్టేట్ కాలనీ, బీసీ హాస్టల్ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పథకాల అమలుతీరును ఆరా తీశారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా స్థానికులకు రూ.11.29 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. సచివాలయం నిధులు రూ.21.80 లక్షలతో డ్రెయినేజీ కాలువలు, సీసీ రోడ్ల పనులు వేయించామన్నారు. మండిగిరిలో 800 పట్టాలు ఇచ్చామని, 40 కొత్త విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించామని, ప్రతి ఇంటికి కుళాయి వేసేందుకు రూ.65 లక్షలతో జలజీవన్ పథకం ద్వారా పైపులైన్ వేసేందుకు టెండర్ వేసినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శేషిరెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు కల్లుపోతుల సురేష్, భరత్‌నగర్ సీనియర్ నాయకులు ఉలిగప్ప, కార్తీక్, రాజు, రామలింగేశ్వరయాదవ్, వినోద్ రెడ్డి, గురురెడ్డి, చంద్రశేఖర్‌స్వామి, గోవిందు, లక్ష్మన్న, కన్నా, శంకర్, పరిగెల నారాయణ, నజీర్, చిన్న ఈరన్న, ఏపీ పోలీసు హౌసింగ్ డైరెక్టర్ రేణుక, వైఎస్సార్‌సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు శ్రీలక్ష్మి, కల్పవల్లి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి రమేష్ పాల్గొన్నారు.

మరోసారి జగనన్నే సీఎం

మంత్రాలయం: 2024లో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు జగనన్ననే సీఎంగా గెలిపిస్తారని వైఎస్సార్ సీపీ నాయకులు జి.భీమారెడ్డి, ఇన్‌చార్జ్ విశ్వనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని చిలకలడోణ గ్రామంలో వై ఏపీ నీడ్స్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో జెండావిష్కరణ చేసి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందని చెప్పారు.

వార్డుల అభివృద్ధే లక్ష్యం

ఆదోనిటౌన్: వార్డుల అభివృద్ధే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని పార్టీ పట్టణాధ్యక్షుడు దేవా, మాజీ కౌన్సిలర్ సింహం నాగేంద్ర, వార్డు ఇన్‌చార్జ్ కృష్ణమోహన్ అన్నారు. బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని 12వ వార్డు సచివాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై డిస్ ప్లే బోర్డును ప్రారంభించారు. దేవా మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ నాలుగన్నరేళ్లలో ఇన్ని చేసిన జగన్ మళ్లీ సీఎం అయితే వాటిని కొనసాగించడటంతో పాటు మరిన్ని అమలు చేస్తారని చెప్పారు. అంతకముందు 12వ వార్డు సచివాలయం ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్తూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, క్లస్టర్ అధ్యక్షుడు మహ్మద్‌స్వామి, కౌన్సిలర్ పద్మావతి, నాయకులు నిజాం, తాయన్న, శీను, వీరేష్, లక్ష్మన్న, బుజ్జి, శేఖర్, రామాంజనేయులు, కృష్ణ, ఉదయ్, చిన్నలక్ష్మన్న, రాందాసు, కుంకనూరు వీరేష్, సురేంద్ర, మూర్తి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు

కౌతాళం: ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందాయని ఎంపీడీఓ సుబ్బారాజు, కుంబళనూరు, కుంబళనూరు క్యాంపు సర్పంచులు వీరేష్, సోమసుందరి అన్నారు. బుధవారం మండలంలోని కుంబళనూరు, కుంబళనూరు క్యాంపులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును గ్రామ నాయకులతో కలసి ఆవిష్కరించారు. సచివాలయాల కన్వీనర్ వెంకటరామిరెడ్డి, కుంబళనూరు క్యాంపు ఇన్‌చార్జి అనిల్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే.. నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధి గురించి వివరిస్తూ బుధవారం కౌతాళంలో సచివాలయాల కన్వీనర్ వెంకటరామిరెడ్డి, నాయకులు సుబ్బారాజు, రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వివరించారు.

కోసిగికి త్వరలో పుష్కలంగా తాగు,సాగునీరు



భూగేని చెరువుకు పరిశీలనాత్మకంగా నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

- పులికనుమ నుంచి ట్రయల్ రన్ చేసిన ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి
- సంతోషం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

కోసిగి: పులికనుమ నుంచి కోసిగి ప్రాంతానికి త్వరలోనే పుష్కలంగా తాగు, సాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక బసవన్న కొండ సమీపంలో పులికనుమ పైప్‌లైన్ నుంచి ఏర్పాటు చేసిన తాగు, సాగునీటి పైప్‌లైన్ నుంచి భూగేని చెరువుకు వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి. మురళీ మోహన్ రెడ్డి, అధికారులతో కలిసి ట్రయల్ రన్ చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కోసిగి ప్రాంత ప్రజలు, రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పైప్‌లైన్ పనులకు అనుమతులు మంజూరు చేయించామన్నారు. పులికనుమ మిగులు బడ్జెట్ రూ.6కోట్లతో 5.3 కి.మీ. పైప్‌లైన్ వేశామన్నారు. గురురాఘవేంద్ర ప్రాజెక్ట్ ఈఈ రాజశేఖర్, డీఈ మురళీ, ఏఈ ప్రేమ్, పద్మ ఇంజినీరింగ్ ఏజెన్సీ ఇంజినీర్ మోహన్ సమక్షంలో భూగేని చెరువుకు నీటిని ట్రయల్‌గా విడుదల చేయగా విజయవంతమైంది. దీంతో కోసిగి ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీపీ ఈరన్న, నాయకులు బెట్టన గౌడ, నాడుగేని నాగరాజు, కోసిగయ్య, ఉస్మాన్,షౌకత్‌ఆలి, మహంతేష్ స్వామి, జగదీష స్వామి, బుళ్లి నరసింహులు, మల్లికార్జున గౌడ,నరసింహులు గౌడ పాల్గొన్నారు.



మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

పేదల అభివృద్ధే ధ్యేయంగా పాలన

పేదల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సచివాలయం–5 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి. మురళీ మోహన్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ఇంటింటినీ సందర్శించి సంక్షేమ ఫలాలు, ప్రభుత్వపాలన తీరును అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ, రోడ్డు పనులు చేయించాలని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. గడప గడపకు కార్యక్రమం కింద మంజూరయ్యే రూ.40లక్షలతో పనులు చేయించాలని కాంట్రాక్టర్ బసిరెడ్డిని ఆదేశంచారు. అనంతరం స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణులను ఆశీర్వదించారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

ఆదోనిఅర్బన్: పుస్తక పఠనం వల్ల జ్ఞానం పెరుగుతుందని గ్రంథాలయ అధికారిణి సుజాత చెప్పారు. స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హెచ్‌ఎం దేవప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్స్ దుష్పరిణామాలను వివరించారు.

గ్రంథాలయాలతో పుస్తక పరిజ్ఞానం పెంపు

కౌతాళం: గ్రంథాయాలతో విద్యార్థుల్లో పుస్తక పరిజ్ఞానం పెరుగుతుందని గ్రంథాలయ అధికారిణి మధులినా అన్నారు. గ్రంథాలయ 56వ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

పొరపాట్లను సరిచేసుకుందాం



మాట్లాడుతున్న ఎన్నికల అధికారిణి రమ

కౌతాళం: పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ కోసం పొరపాట్లను సరిచేసుకోవాలని మంత్రాలయం నియోజకవర్గ ఎన్నికల అధికారిణి రమ తెలిపారు. బుధవారం ఆమె తహసీల్దారు రామేశ్వర్‌రెడ్డితో కలిసి మండలంలోని ఎరిగేరి, తోవి, బదినేహాల్, కుంటనహాల్, ఉప్పరహాల్, కౌతాళంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ఇందుకు రాజకీయ పార్టీల నాయకుల సహకారం ఎంతో అవసరం అన్నారు. పోలింగ్ బూతులు మార్చలన్నా, ఓటరులిస్టులో పేర్లు లేకపోయినా, అదనంగా పేర్లు ఉన్నా, ఒకే పేరుతో రెండు, మూడు ఓట్లు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని తమ దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ఇప్పటికే స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను జెడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే కన్నడ పాఠశాలలో ఉన్న బూత్‌ను ఎంఈఓ కార్యాలయంలోకి మార్చినట్లు చెప్పారు. ఆర్ఐ రాజశేఖర్, ఏఈ శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ శోభరాణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రహ్లాదాచారి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేస్తున్నాం



రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్

ఆదోనిరూరల్: తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందిస్తున్నామని నియోజకవర్గ ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పొరపాట్లు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చని ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం సబ్‌కలెక్టర్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధులు ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి, అందులో ఏమైనా తప్పులు, పొరపాట్లు ఉంటే సంబంధిత ఏఈఆర్‌ఓ, ఈఆర్‌ఓ, బీఎల్‌ఓ లేదా ఆదోని ఎన్నికల అధికారికి సంబంధిత ఫారంలో డిసెంబర్ 9వ తేదీలోపు అందజేయాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు ఉండాలని సబ్‌కలెక్టర్ పేర్కొన్నారు. చనిపోయినా లేదా శాశ్వతంగా వేరే ప్రదేశానికి మారిన వారి ఓట్లు తొలగించడానికి ప్రత్యేక ఫారాలను విడివిడిగా ఇవ్వాలని కోరారు. ఆ సవరణలన్నీ పూర్తయిన తర్వాత ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జనవరి 5న ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని చెప్పారు. ఒకే ఫొటో ఇద్దరు వ్యక్తులపై నమోదైనప్పుడు వాటిని ప్రాథమిక విచారణ జరిపి సమస్య పరిష్కరించాలన్నారు. డెమోగ్రాఫికల్లీ ఎంట్రీ సంబంధించి ఒక ఓటర్ రెండు చోట్ల ఓటుహక్కు కలిగి ఉంటే వారికి నోటీసు పంపి వారు ఏ చిరునామా సంబంధించిన ఓటుహక్కును వినియోగించుకుంటారో వివరాలు తీసుకొని ఒక దగ్గర మాత్రమే ఓటు వినియోగించేటట్లుగా చర్యలు తీసుకోవాలని ఏఆర్‌ఓలను ఆదేశించారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఉప తహసీల్దార్ ఇజాజ్‌అహ్మద్, డీఎల్‌పీఓ కార్యాలయ పరిపాలనాధికారి వీరభద్రప్ప, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

21న మినీ జాబ్‌మేళా

ఆదోని సెంట్రల్: స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఈ నెల 21వ తేదీన మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్లేస్‌మెంట్ అధికారి న్యూటన్‌రాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో రెండు బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు డిగ్రీ పూర్తిచేసిన నిరుద్యోగులు కూడా పాల్గొనవచ్చని పేర్కొన్నారు. యువతీ,యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కారు బోల్తా.. ఇద్దరికి గాయాలు

ఆదోనిఅర్బన్: కుక్కను తప్పించబోయి అదుపు తప్పి కారు బోల్తా పడిన ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. వివరాలు.. కోడుమూరుకు చెందిన శ్రీనివాసులు, నగరూరు గ్రామానికి చెందిన వీరేష్ ఇద్దరూ కారులో నగరూరు నుంచి కోడుమూరుకు వెళ్తున్నారు. ఆస్పరి గ్రామ సమీపంలో కుక్క అడ్డు రావడంతో తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో స్థానికులు వెంటనే ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

ఆదోనిరూరల్: కరువు మండలాల్లో కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీపీఐ పట్టణ మండల సమితి సమావేశం పట్టణ కార్యదర్శి సుదర్శన అధ్యక్షతన ఏర్పాటు చేశారు. గిడ్డయ్య మాట్లాడుతూ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.అజయ్‌బాబు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కె.లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి కల్లుబావి రాజు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోనిరూరల్: మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో రంగన్న అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా అరెస్టు చేసినట్లు ఇస్పీ ఎస్ఐ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. రంగన్న తన ఇంట్లో విక్రయించడానికి నిల్వ ఉంచిన వద్ద 90 ఎం.ఎల్. పరిమాణం గల 122 ఓసీ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

కౌతాళం: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ సుబ్బారాజు సూచించారు. బుధవారం మండలంలోని కుంబళనూరు గ్రామంలోని జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో 40 ఇళ్లు నిర్మిస్తున్నారని చెప్పారు. నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని చెప్పారు. కార్యదర్శి యోగేశ్వర్‌రెడ్డి, వీఆర్‌ఓ విరుపాక్షి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



దివ్యాంగురాలితో మాట్లాడుతున్న వై.ప్రదీప్‌రెడ్డి

మంత్రాలయం: అర్హతే ప్రామణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నేత వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని సూగూరు సచివాలయం పరిధిలో మొదటి రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందించి పథకాల లబ్ధిని వివరించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు జి.భీమారెడ్డి, ఇన్‌చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, ఈఓపీఆర్డీ ప్రభావతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేదస్వరూప, ఏవో జీరాగణేష్, ఏపీఓ తిమ్మారెడ్డి, ఏపీఎం జయశ్రీ , ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలల మరమ్మతులకు నిధుల మంజూరు



మాట్లాడుతూ ఎంఈఓ శోభరాణి

కౌతాళం: మనబడి నాడు–నేడు పథకం ఫేస్–1లో పనులు పూర్తి చేసుకున్న 32 పాఠశాలలకు మరమ్మతుల కోసం నిధులు మంజూరయ్యాయని ఎంఈఓ శోభరాణి తెలిపారు. బుధవారం స్థానిక ఎంఆర్‌సీ భవనంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఫేస్–1కింద పనులు పూర్తి చేసుకున్న పాఠశాలల్లో ఇంకా ఏమైనా చిన్న చిన్న పనులు మిగిలి ఉంటే వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. వీటిని కేవలం మరమ్మతులకు పీఎంసీ తీర్మానం మేరకు ఖర్చు చేయాలన్నారు. కౌతాళం కస్తూర్బా పాఠశాలకు రూ.2.85లక్షలు, గుడికంబాలి పాఠశాలకు రూ.98వేలు, హాల్వి జెడ్పీ పాఠశాలకు రూ.2.12లక్షలు, మల్లనహట్టికి రూ.1.26 లక్షలు, కాత్రికి పాఠశాలకు రూ.1.26 లక్షలు, నదిచాగికి రూ.2.12 లక్షలు, కుంబళనూరుకు రూ.2.12లక్షలు, గోతులదొడ్డికి, చూడికి రూ.2.12 లక్షల ప్రకారం, కౌతాళం ఎస్‌డబ్ల్యూ పాఠశాలకు రూ.2.12 లక్షలు, బదినేహాల్ ఆదిఆంధ్ర పాఠశాలకు రూ.2.12 లక్షలు, ఎరిగేరి మొయిన్ పాఠశాలలకు రూ. 2.12లక్షల చొప్పున మంజూరు అయ్యాయని, ఎరిగేరి జెడ్పీ పాఠశాలకు రూ.2.23లక్షలు, కౌతాళం జెడ్పీ పాఠశాలకు రూ.2.55లక్షలు, బదినేహాల్ జెడ్పీ, రూ. 2.13, కామవరం జెడ్పీ పాఠశాలకు రూ.2.13లక్షల చొప్పున మంజూరైనట్లు వివరించారు.

భక్తిశ్రద్ధలతో స్వామివారి ఊరేగింపు



స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

పత్తికొండ రూరల్: మండల పరిధిలోని పెద్దహుల్తి గ్రామంలో కొలువైన శ్రీహుల్తి లింగేశ్వర, కారుమంచి స్వామి ఉత్సవాలు బుధవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అత్యంత వైభవంగా జరిగిన వేడుకలకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు తెలంగాణ, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో గ్రామంలో సందడి నెలకొంది. గ్రామ పురవీధుల్లో భక్తుల కోలాహలం, బీరప్ప డోళ్లు, గొరవయ్యల సంప్రదాయ నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవం భక్తజన సందోహం మధ్య ప్రధాన ఆలయం వరకు కమనీయంగా సాగింది. ఆలయం ముందు స్వామివారి కాలి స్పర్శ కోసం భక్తులు బోర్లా పడుకున్నారు. స్వామివారు కాలిస్పర్శతో తమ కష్టాలు తీరుతాయని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తాదులకు అన్నదానం చేశారు.